# పండుగలా వ్యవ'సాయం'

- రైతన్నలకు బాసటగా ప్రభుత్వ పథకాలు
- ఊతమిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

**మంత్రాలయం:** ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలవడంతో వ్యవసాయం పండుగలా సాగుతోంది. వ్యవసాయం దండగా అంటూ చంద్రబాబు ఐటిక్‌లతో రైతాంగాన్ని ఖాళీ గాటికి కట్టేయడంతో ఆయన పాలన అంతా కరువు కాటకాలే. ఇవాలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయాన్ని పండుగలా మార్చాడు. దేశానికి వెన్నెముక అయినా రైతన్నలకు దన్నుగా నిలిచాడు. రైతన్న సంక్షేమం కోసం విప్లవాత్మక సంస్కరణలు అమల్లోకి తెచ్చాడు. వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ ఉచిత పంట బీమా, వైఎస్సార్ యంత్ర సేవ, ధరల స్థిరీకరణ పద్ధతులను ప్రవేశ పెట్టాడు. ఉన్న ఊరిలోనే రైతు భరోసా కేంద్రాలు నెలకొల్పి రైతు సేవలను విస్తృతం చేశారు. నాలుగేళ్ల పాలనలో రైతు సంక్షేమానికి లక్షలాది కోట్లు వెచ్చించారు.

**వైఎస్సార్ రైతు భరోసా**

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆరంభం నుంచే రైతు భరోసాకు శ్రీకాం చుట్టింది. మేనిఫెస్టోలో రూ.12,500 పొందు పరిచిన అమలులో మరో రూ13,500 కలిపి భరోసా మంజూరు చేసింది. నాలుగేళ్లలో పెట్టుబడి సాయం కింద జిల్లాకు రూ.1,608.08 కోట్లు మంజూరు చేసింది. ఇటీవల పత్తికొండ బహిరంగ సభలో 2,83,308 మంది రైతులకు రూ.5,500 చొప్పున రూ.155.8 కోట్లు రైతు ఖాతాల్లో జమచేసింది. మంత్రాలయం నియోజకవర్గంలో గత మూడేళ్లలో రూ.163.65 కోట్లు ఇవ్వగా ఈ ఖరీఫ్‌కు రూ.30 కోట్లు వరకు ఇచ్చారు.

**వైఎస్సార్ యంత్ర సేవ..**

వ్యవసాయ యాంత్రీకరణకు రాష్ట్ర ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోంది. సేద్యానికి అవసరమైన యంత్రాలతో పాటు వ్యవసాయ పనిముట్ల సరఫరాకు పూనుకుంది. జిల్లాలో 466 రైతు భరోసా కేంద్రాలు ఉండగా 307 కేంద్రాల్లో రైతు మిత్ర గ్రూపులకు ట్రాక్టర్లు అందజేశారు. మంత్రాలయం నియోజకవర్గంలో 68 గ్రూపులకు ట్రాక్టర్లు ఇచ్చారు. ఇందుకు గానూ రూ.2.63 కోట్ల మేర సబ్సిడీ ఇచ్చారు.



రైతులకు విత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి(ఫైల్)

**ధరి చేరిన మరింత సంక్షేమం**

ఈ రెండు పథకాల ద్వారా కాకుండా వైఎస్సార్ జలసిరి, వైఎస్సార్ పంట బీమా, రైతు ఆత్మహత్య పరిహారం, వైఎస్సార్ సున్నా వడ్డీ, రైతు భరోసా కేంద్రాలు, 9 గంటల ఉచిత విద్యుత్ సౌకర్యాలు రైతులను ఎంతగానో ఆదుకుంటున్నాయి. మంత్రాలయం నియోజకవర్గంలో వైఎస్సార్ జలసిరి కింద రూ.15 కోట్లు, వైఎస్సార్ పంట బీమా కిందరూ.60 కోట్లు, రైతుల ఆత్మహత్యల పరిహారం రూ.1.27 కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా రూ.21.59 కోట్లు మంజురయ్యాయి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ దృష్ట్యా ఆర్బీకేల ద్వారా ఎరువులు, విత్తనాలు సరసమైన ధరలకే సరఫరా చేస్తున్నారు. ఈ ఏడాది జిల్లాలో 71,688 టన్నుల ఎరువులు పంపిణీ



కోసిగి మండలం దుద్ది గ్రామంలో రైతు భరోసా కేంద్రం

చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. అలాగే 15,905 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే రైతులకు ఆయా కేంద్రాల ద్వారా వేరుశనగ, జీలుగా, పెసర, కంది విత్తనాలను అందుబాటులో ఉంచారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని పగటి పూటే నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు.

**ప్రాజెక్ట్‌లకు పరుగులు..**

సంక్షేమ పథకాలే కాకుండా సాగునీటి ప్రాజెక్ట్‌లకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. మంత్రాలయం నియోజకవర్గంలో రూ.74.17 కోట్లతో 52 బసాపురం, ఖగ్గల్, ఐరన్‌గల్లు, కందుకూరు, గోతుల దొడ్డి, కోసిగి ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు 50 శాతం పూర్తి కావచ్చాయి. రూ.11.73 కోట్లతో రాంపురం కాల్వ, పల్లెపాడు ఎల్లెల్సీలను ఆధునీకరణ చేయడం జరిగింది.

**'రైతు భరోసా ఎంతో ఆసరాగా ఉంది**



ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం సన్నకారు రైతులకు ఎంతో ఆసరాగా నిలిచింది. రబీ, ఖరీఫ్, సీజన్‌ల ఆరంభంలోనే పెట్టుబడి సాయం అందుతుండడంతో సంతోషంగా ఉంది. విత్తు కొనుగోలు సేద్యానికి పెట్టుబడి సాయం దోహద పడుతోంది.

– హనుమప్ప, ఆర్లబండ

**'రైతు సంక్షేమమే ధ్యేయం**



సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారు. వ్యవసాయాన్ని కరువు కాటకాల నుంచి గట్టెక్కించారు. చంద్రబాబు పాలన చీకటి రోజులను దూరం చేసి రైతుల కళ్లల్లో వెలుగులు నింపుతున్నారు. నియోజకవర్గంలో 6 ఎత్తిపోతల పథకాలు నిర్మాణం సాగుతున్నాయి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పులికనుమ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసి నియోజకవర్గ రైతులకు ఎంతో మేలు చేశారు. జగనన్న పాలనలో పత్తి, మిరప, కంది, వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర లభించింది. రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న పార్టీకి రైతుల ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయి.

– వై.బాలనాగిరెడ్డి, ఎమ్మెల్యే

## క్లుప్తంగా

### సిద్ధమవుతున్న తరగతి గదులు



శ్లాబ్ వర్క్‌ను పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ ఏఈ మల్లయ్య

**పెద్దకడబూరు:** మనబడి నాడు – నేడు కింద మంజూరైన తరగతి గదుల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. కంబలదిన్ని గ్రామంలో రూ.2.40 కోట్లతో నిర్మించనున్న 20 తరగతి గదుల పనులు శ్లాబ్ వరకు వచ్చింది. మంగళవారం శ్లాబ్ వర్క్‌ను పంచాయతీరాజ్ ఏఈ మల్లయ్య పరిశీలించారు.

### విద్యతోనే బంగారు భవిష్యత్




విద్యార్థులకు విద్యాకానుక కిట్లు అందజేస్తున్న మురళీమోహన్ రెడ్డి

**కోసిగి:** విద్యతోనే బంగారు భవిష్యత్ సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీమోహన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం జంపాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. 10వ తరగతిలో 480 మార్కులు సాధించిన విద్యార్థిని జ్యోతికి ప్రోత్సాహ బహుమతిగా రూ.1,000 నగదు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం బందెనవాజ్, సర్పంచ్ హారోన్ తదితరులు పాల్గొన్నారు.

### కర్ణాటక మద్యం స్వాధీనం



నిందితుడిని చూపుతున్న సెబ్ సీఐ హరిక్రిష్ణ

**ఆదోని టౌన్:** మండలంలోని చిన్నహరివాణం బస్‌స్టాప్ వద్ద ఆదోని పట్టణానికి చెందిన బోయ కొండయ్య కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడినట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ మంగళవారం తెలిపారు. సదరు వ్యక్తి మోటార్‌సైకిల్‌పై నాలుగు బాక్సుల కర్ణాటక మద్యం రవాణా చేస్తుండగా గుర్తించి అరెస్టు చేశామన్నారు. సోదాల్లో సెబ్ ఎస్‌ఐలు శివప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, పీసీలు సోమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### కానిస్టేబుళ్లకు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు




అవార్డును అందుకుంటున్న కానిస్టేబుల్

**కౌతాళం:** స్థానిక పోలీసులకు బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ అవార్డు వచ్చినట్లు ఎస్‌ఐ నరేంద్రకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వివిధ కేసుల విచారణల్లో కానిస్టేబుళ్లు హుసేన్ బాషా, నరేంద్ర, వీరేష్, రంగన్నలు తమ పనితీరును బాగా కనపరిచినందుకు ఎస్పీ కృష్ణకాంత్ అవార్డులు అందజేశారన్నారు.

### సుళేకేరిలో కంటి వైద్య శిబిరం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

**కౌతాళం:** మండల పరిధిలోని సుళేకేరి గ్రామంలో మంగళవారం గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆదిరెడ్డి, ఎంపీటీసీ రాజేంద్ర ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కర్నూలు అమీలియా ఆసుపత్రి వైద్యులు హాజరై 225 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 40 మందికి ఆపరేషన్లు అవసరం కాగా కర్నూలుకు రెఫర్ చేశారు. మిగితా వారికి మందుల్ని పంపిణీ చేశారు. వైద్యుడు ఈరన్న తెలిపారు. కార్యక్రమంలో వైద్యుడు ఈరన్న, నాయకులు, ఆశావర్కర్లు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

### సర్టిఫికెట్ల అందజేత



సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

**ఆదోని అర్బన్:** మహాయోగి లక్ష్మమ్మవ్వ కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు మహాయోగి లక్ష్మమ్మవ్వ బ్యాంకు బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ చైర్మన్ రాయచోటి సుబ్బయ్య మంగళవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పూర్తి కావడంతో సొంతంగా దుకాణం ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీనివాసులు, ఆర్ఎంజీ రెడ్డి, హుసేన్‌అహ్మద్, నసీరుద్దీన్‌పటేల్, వెంకటలక్ష్మి, నరసయ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటేషన్, ఓడీలు ఇవ్వరాదు

**కోసిగి:** మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇష్టానుసారంగా డిప్యూటేషన్, ఓడీలు వేయరాదని ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు వీరేష్ మంగళవారం మండల విద్యాధికారి కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం ఇచ్చారు.

## అనంత వాసి ఆత్మహత్య

**కౌతాళం:** అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం కొకుంట్ల గ్రామానికి చెందిన దాసరి శివప్ప (51) ఉరుకుంద ఈరన్న సన్నిధిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించే శివప్ప నష్టాలు రావడంతో అప్పులపాలయ్యాడు. తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్న అతడు తమ ఇంటి ఇలవేల్పు ఉరుకుంద ఈరన్న స్వామిని దర్శించుకుని వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి సోమవారం ఉరుకుందకు చేరుకున్నాడు. రాత్రి పొద్దుపోయాక తన వెంట తెచ్చుకున్న విషపు గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని వద్ద ఉన్న ఆధార్‌కార్డు ఆధారంగా కుటుంబ సభ్యులకు విషయం చేరవేశారు. భార్య హనుమక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు.

## 16 నుంచి క్రీడా పోటీలు

**కర్నూలు(రూరల్):** ప్రపంచ ఒలింపిక్ డే సందర్భంగా కర్నూలు నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు విద్యార్థులకు ఇంటర్ స్కూల్స్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ నిర్వహించనున్నట్లు జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జగదీశ్ కుమార్, శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. 16న తైక్వాండో, స్కేటింగ్, బాస్కెట్‌బాల్, జూడో, అథ్లెటిక్స్, 17న యోగా, టెన్నికాయిట్, వాలీబాల్, సెపక్ తక్రా, హ్యాండ్‌బాల్ 18న ఉషూ, స్విమ్మింగ్, 19న ఫుట్‌బాల్, కబడ్డీ, జిమ్నాస్టిక్, 20న చెస్, క్యారమ్స్ పోటీలు జరుగుతాయన్నారు. వివరాలకు 92474 00100 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

# మభ్యపెడితే ప్రజలు నమ్మరు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి

**పెద్దకడబూరు:** టీడీపీ నాయకులు ప్రజలను మభ్యపెడితే ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సోమవారం ప్రభుత్వంపై టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. జగనన్న కాలనీలలో ఇళ్ల గురించి మాట్లాడే అర్హత టీడీపీ నాయకులకు లేదన్నారు. వాళ్ల ప్రభుత్వంలో ఒక్క ఇంటి పట్టాకు నోచుకోని ప్రజలు నేడు రాష్ట్రంలోని జగనన్న కాలనీలలో వేలల్లో ఇండ్లు నిర్మించుకుని సంతోషంగా ఉన్నారన్నారు. నవరత్నాల పథకాలు, నాడు – నేడు వంటి పథకాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ఎక్కడ తమ ఉనికిని కోల్పోవాల్సి వస్తుందోనని ప్రజల మధ్యకు వచ్చి ఈ వేషాలు వేస్తున్నారన్నారు. హాలికన్వీ గ్రామంలో ఉన్నదే 150 కుటుంబాలైతే 160 కుటుంబాలు తమ పార్టీలో చేరారని సంకలు గుద్దుకోవడం చూసి ప్రజలు నవ్వుతున్నారన్నారు. 8 కుటుంబాలు మాత్రమే పార్టీ మారారని, వారు కూడా గతంలో టీడీపీ వారేనని మరిచిపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో 175కి 175 సీట్లు సాధించి టీడీపీని భూస్థాపితం చేసి తీరుతామన్నారు.

# వైఎస్సార్ బీమా నగదు అందజేత



నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

**మంత్రాలయం:** మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన షేక్ గౌస్‌మొద్దీన్ గత 28నన అనారోగ్యం కారణంగా కర్ణాటక రాష్ట్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. వైఎస్సార్‌బీమా పథకం కింద అంత్యక్రియల నిమిత్తం రూ 10 వేల నగదును తక్షణమే అందజేయగా మిగతా నగదును భార్య నామినీ ఖాజాబాను చేతికి లక్ష రూపాయలను మంగళవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

# తాళిబొట్లు, వెండి మెట్టెలు అందజేత



తాళిబొట్లు, కాలిమెట్టెలను అందజేస్తున్న ఎమ్మెల్యే

**ఆదోని టౌన్:** మండలంలోని సంతెకూడ్లూరు గ్రామానికి చెందిన లక్ష్మి, దావీదుల కుమార్తె సంధ్య వివాహానికి ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి బంగారు తాళి, వెండిమెట్టెలను అందించారు. మంగళవారం ఎమ్మెల్యే తన స్వగృహంలో మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల వివాహానికి తమవంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ ఎంపీపీ పంపాపతి తదితరులు ఉన్నారు.

# విద్యాహక్కు చట్టానికి తూట్లు



ఎంఈఓకు వినతి పత్రం ఇస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**ఆదోని సెంట్రల్:** కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యస్.షాబీర్‌బాషా, డివిజన్ అధ్యక్షులు దస్తగిరి తెలిపారు. మంగళవారం మండల విద్యాధికారి బి.శివరాములకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు పాఠ్యపుస్తకాలను స్టేషనరీలను తమ సంస్థల పేర్లతో ముద్రించి, వాటినే విద్యార్థులు కనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. పాఠ్యపుస్తకాలు కనుగోలు పేరుతో రూ.వేలకు రూ.వేలు వసూలు చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మల్లికార్జున, గోవర్ధన్, వీరేష్, వీరేంద్ర, శివరాజ్, అశోక్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వందశాతం అక్షరాస్యతకు కృషిచేద్దాం



కౌతాళం జెడ్పీ పాఠశాలలో విద్యా కానుక కిట్లను పంపిణీ చేస్తున్న ప్రహ్లాదాచారి

**కౌతాళం:** వందశాతం అక్షరాస్యతకు ప్రతి విద్యావంతుడు తన వంతుగా కృషిచేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి సూచించారు. మంగళవారం కౌతాళం జెడ్పీ పాఠశాల విద్యార్థులకు విద్యా కానుక కిట్లను పీఎంసీ చైర్మన్ వడ్డె రాముతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు-నేడు, విద్యా కానుక, విద్యా దివెన, అమ్మ ఒడి పథకాలు ప్రతి పేద విద్యార్థికి ఉన్నత చదువులకు చదవడానికి దోహద పడుతున్నాయన్నారు. మండల పరిధిలోని బాపురం గ్రామంలో గ్రామ నాయకుడు గురునాథ్‌రెడ్డి కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిక్కయ్య, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు అవతారం ల్గొన్నారు.

### 17న జిల్లాస్థాయి యోగా పోటీలు

**కర్నూలు (రూరల్):** 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలులోని ఔట్‌డోర్ స్టేడియంలో ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి యోగా పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మికాంత రెడ్డి, అవినాష్ శెట్టి ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు వివరాలకు 90305 06027 ఫోన్ నంబర్‌ను సంప్రదిచాలని సూచించారు.

# మీరూ కావచ్చు ప్రాణదాతలు

- నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం

**ఆదోని సెంట్రల్:** మారుతున్న ఆహార అలవాట్లు, పద్ధతులతో అనేక మంది రక్త హీనతతో బాధపడుతున్నారు. దీనికి తోడు యాక్సిడెంట్లు జరిగినపుడు రక్తం కారిపోయి సమయానికి రక్తం దొరక్క చాలా మంది చనిపోతున్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్రతిఒక్కరూ రక్తం దానం చేసి ప్రాణదాతలు కావాలి. ఆదోని పట్టణంలోని చిన్న పిల్లల ఆసుపత్రి, మెయిన్ ఆసుపత్రిలలో బ్లడ్‌బ్యాంక్‌లు ఉన్నాయి. బుధవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం. ఎవరైనా రక్తం దానిచేసి ప్రాణదాతలు కావచ్చు. ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంకులు ఉన్నాయి. ఆదోని ప్రజా బ్లడ్‌బ్యాంకు, గోపి చారిటబుల్‌ట్రస్టు, మహాత్మా గాంధీ బ్లడ్ బ్యాంకులు ఉన్నాయి. అనారోగ్య పరిస్థితులు, ఆయా ప్రమాదాల బారిన పడిన వారు బ్లడ్ కోసం రోజుకు 15 మంది దాక ఆయా బ్లడ్ బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఉంటారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు బ్లడ్ సేకరించి నిల్వ ఉంచుతారు. కొంత మంది అవసరాలను బట్టి స్వచ్ఛందంగా రక్తదానం చేసే వారిని సంప్రదించి రక్తం తీసుకుంటారు. ఇలా తీసుకున్న రక్తమును నిల్వ ఉంచి అవసరమైన వారికి అందిస్తారు. ప్రతి ఒక్కరూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణాదాలు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలి**



ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు 16 సార్లు, జానీయూత్ కింద ఆయా ప్రమాదాల్లో ఉన్న వారికి ఆయా బ్లడ్ బ్యాంకులకు 62 సార్లు రక్తం దానం చేశాను. ఇప్పటి వరకు 78 సార్లు రక్తం దానం చేశాను. గతంలో ఎస్పీ రవికృష్ణతోనూ, అధికారులతోనూ ప్రశంశా పత్రాలు అందుకున్నాను. జానీయూత్ ఆధ్వర్యంలో దాదాపు 10 మంది రక్తదానం చేసేవారు ఉన్నారు. రక్తం కావాల్సిన వారు సంప్రదిస్తే తప్పకుండా రక్తం ఏర్పాటు చేస్తాం.

– ఎస్.వెంకటరమణ, ఆదోని

**రక్తదానం అత్యవసరం**



ప్రమాదాల బారిన పడిన వారికి రక్తం ఎంతో అవసరం. అలాంటి వారికి రక్తం ఇచ్చి ప్రాణాలను కాపాడటం కూడా ముఖ్యం. ఇప్పటి వరకు 50 సార్లు రక్తదానం చేశాను. అనేక మంది రక్తం లేక అనారోగ్య బారిన పడుతున్నారు. అలాంటి వారికి రక్తం ఇచ్చి ప్రాణాలను కాపాడదాం. స్వచ్ఛందగానూ, బ్లడ్ బ్యాంకు వారు కోరితే వారికి రక్తం ఇస్తాం. అవసరమైన వారు ఎప్పుడైనా సంప్రదించవచ్చు. సమయానికి అందుబాటులో లేకపోయినా మా స్నేహితుల ద్వారా రక్తం ఏర్పాటు చేస్తాం.

– రాజేష్ ఆదోని

# మాతాశిశు సంరక్షణ కేంద్రం తనిఖీ



డాక్టర్లతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

**ఆదోని టౌన్:** స్థానిక మాతా శిశుసంరక్షణ కేంద్రం (ప్రసూతి ఆస్పత్రి)ని మంగళవారం సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్, తహసీల్దార్ వెంకటలక్ష్మి తనిఖీ చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ మాధవీలత, డాక్టర్లతో ఆయన చర్చించారు. అనంతరం చికిత్సలు పొందుతున్న బాలింతల సహాయకులతో వసతులు, ఆపరేషన్లు, ప్రసవాలపై అడిగి తెలుసుకున్నారు. బాలింతలు, గర్భిణులకు డాక్టర్లు అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలని ఆయన సూచించారు. సిబ్బంది, డాక్టర్ల హాజరును అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. గర్భిణులకు ప్రతినెలలో జరిగే స్కానింగ్, పరీక్షలను బాధ్యతగా చేయాలన్నారు. ఆస్పత్రిలో తాగునీరు, కుర్చీలు, ఫ్యాన్‌లు అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. శానిటేషన్ పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఆయా పనుల పురోగతిపై ఆయన పరిశీలించారు.

# రాగి జావా పంపిణీ



రాగిజావా తాగుతున్న విద్యార్థులు

**పెద్దకడబూరు:** జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా పేద పిల్లలకు అందిస్తున్న రాగిజావా ఎంతో రుచిగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు రాగిజావాను అందించారు. దీంతో విద్యార్థులు తమకు అందించిన రాగిజావాతో ఇలా ఆనందం వ్యక్తపరుస్తూ ఇంట్లో కూడా చేయని వంటలను తమకు అందిస్తున్న ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధుడి ఆత్మహత్య

**ఎమ్మిగనూరురూరల్:** మండల పరిధిలోని గువ్వలదొడ్డి గ్రామంలో అనారోగ్యం కారణంగా జీవితంపై విరక్తి చెంది గొరవ కిష్టప్ప(60) అనే వృద్ధుడు మంగళవారం ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కిష్టప్ప కొంత కాలంగా ఆయాసం, ఇతర రోగాలతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నాకి పాల్పడ్డాడు. గమనించిన ఇంటి పక్కల వారు చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

## ఫీజు నియంత్రణకు చర్యలు తీసుకోండి

**ఆదోని సెంట్రల్:** ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అఖండ కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయన్నారు. నిరుపేద విద్యార్థులు కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదవలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా సంబంధితే అధికారులు స్పందించి ప్రతి పాఠశాలల్లో ఫీజు బోర్డు ప్రదర్శించాలన్నారు. సమావేశంలో పీడీఎస్‌యూ ఉపాధ్యక్షులు ఉమేష్, నాయకులు రవికిరణ్, తేజ్, అజయ్, ప్రేమ్, ప్రశాంత్ పాల్గొన్నారు.




నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

## అంజన్నకు ఎమ్మెల్యే పూజలు

**మంత్రాలయం:** మండల పరిధిలోని ఖగ్గల్ గ్రామంలో 40 రోజుల క్రితం ప్రతిష్టించిన ఆంజనేయ స్వామిని మంగళవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.

## తాగునీటి సమస్యలేకుండా చేస్తాం

**కోసిగి:** మండల కేంద్రంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీమోహన్‌రెడ్డి సూచించారు. మంగళవారం కోసిగిలోని బీరప్ప గుడి సమీపంలో, ఆర్టీసీ బస్టాండ్ వెనుక భాగంలో ఉన్న కాలనీలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జున రెడ్డి, పంచాయతీ ఈఓ చంద్రోశేఖర్‌లతో కలిసి ఆయన ఆయా కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన వెంట ఎంపీపీ ఈరన్న, వైఎస్సార్ సీపీ నాయకులు మహంతేష్ స్వామి, నాడుగేని నాగరాజు, రాజేష్, బుల్లి నరసింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.